క్లుప్తంగా

నేడు వసతి భవనం ప్రారంభం

కురిచేడు: స్థానిక అంబేడ్కర్ గురుకుల పాఠశాలలోని వసతి గృహాన్ని దర్శి శాసనసభ్యుడు డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ మంగళవారం ప్రారంభిస్తారని పాఠశాల ప్రిన్సిపాల్ బండి బలరామిరెడ్డి తెలిపారు. కార్యక్రమానికి మండలంలోని ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, నాయకులు, అధికారులు హాజరు కావాలని ఆయన ఒక ప్రకటనలో కోరారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

దర్శి: గ్రామాల్లో పారిశుద్ధ్య కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని గ్రీన్ అబాసిడర్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు ఆలూరి ఇశ్రాయేల్ కోరారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద సోమవారం నిరసన వ్యక్తం చేశారు. సీఐటీయు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఇశ్రాయేల్ మాట్లాడుతూ ఎనిమిది నెలలుగా ఇవ్వాల్సిన వేతనాలు వెంటనే చెల్లించాలని కోరారు. పలు డిమాండ్‌లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ వెంకటేశ్వర్లుకు అందజేశారు.

బాబా బోధనలు అనుసరణీయం

మార్కాపురం: సర్వమానవాళి శ్రేయస్సు కోసం షిర్డీ సాయిబాబా చేసిన బోధనలు అనుసరణీయమని గుంటూరు జిల్లాకు చెందిన పంచాయతీరాజ్ ఈఈ ఎల్‌వీ సుబ్రహ్మణ్యరెడ్డి పేర్కొన్నారు. గురు పౌర్ణమి ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని నెహ్రూబజారు సాయిబాబా మందిరంలో సోమవారం బాబా బోధనలపై ఆధ్యాత్మిక ప్రవచనం నిర్వహించారు. తోటి వారిపై ప్రేమ, దయ కలిగి ఉండాలని, ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టాలని పంచాయతీ రాజ్ సూచించారు. అనంతరం ఆయనను మందిర కార్యదర్శి గోపాలుని హరిహరరావు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో అధ్యక్షుడు పేరం సత్యనారాయణ, కోశాధికారి నాగరాజు, సభ్యులు రమణారెడ్డి, సాయిబాబా, మధు, కరీం, కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు నాణ్యమైన విద్య

పొదిలి: రాష్ట్రంలోని పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను ఉచితంగా అందివ్వడమే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని మర్రిపూడి ఎంపీపీ వాకా వెంకటరెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో జగనన్న ఆణిముత్యాలు అభినందన సభ నిర్వహించారు. ఎంఈఓ శ్రీనివాస రెడ్డి, కల్లం వెంకట సుబ్బారెడ్డి పట్టణ అధ్యక్షురాలు నూర్జహాన్, హెచ్‌ఎం ఈవీ రంగయ్యచ కరీముల్లా బేగ్, ఉపాధ్యాయులు బీవీ రెడ్డి, రామకృష్ణారావు, కొండారెడ్డి, విద్యా కమిటీ చైర్‌పర్సన్ అంజలి తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షపై వలంటీర్లకు శిక్షణ తరగతులు

కంభం: జగనన్న సురక్ష పథకంపై గ్రామ వలంటీర్లకు ఈ నెల 20వ తేదీ నుంచి శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో సయ్యద్ మస్తాన్‌వలి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల తహసీల్దార్, ఎంపీడీవోలు రెండు టీంలుగా ఏర్పడి శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. 20న కంభం-1, 2, 3, 4 సచివాలయాలకు సంబంధించి ఎంపీడీవో కార్యాలయంలో, అదే రోజు మధ్యాహ్నం తురిమెళ్ల, యర్రబాలెం, పెద్దనల్లకాలువ, చిన్నకంభం సచివాలయాలకు సంబంధించి చిన్నకంభం సచివాలయంలో, 21న కందులాపురం-1, 2, 3 సచివాలయాలకు సంబంధించి ఎంపీడీవో కార్యాలయంలో, మధ్యాహ్నం జంగంగుంట్ల, ఎల్.కోట, రావిపాడుకు సంబంధించి ఎంపీడీవో కార్యాలయంలో శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు వివరించారు. పైన తెలిపిన షెడ్యూల్ ప్రకారం వలంటీర్లందరూ శిక్షణ తరగతులకు హాజరయ్యేలా కార్యదర్శులు చూడాలన్నారు.

జేఈఈ ర్యాంకర్ భవ్య స్మృతికి అభినందన



భవ్య స్మృతిని అభినందిస్తున్న యాజమాన్యం, న్యాయవాదులు

మార్కాపురం: జేఈఈ అడ్వాన్స్ ఫలితాల్లో మార్కాపురం పట్టణంలోని కమలా కళాశాల విద్యార్థిని భవ్య స్మృతి ఎస్టీ కేటగిరీలో జాతీయ స్థాయిలో 1018వ ర్యాంక్ సాధించడంపై కాలేజీ చైర్మన్ పెనుగొండ కేశవరావు, వైస్ చైర్మన్ పవన్‌కుమార్ హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థిని భవ్య స్మృతిని సోమవారం ఘనంగా సన్మానించారు. మార్కాపురంలోని జిల్లా ఆరో అదనపు న్యాయ స్థానం పబ్లిక్ ప్రాసిక్యూటర్ బాలు నాయక్, న్యాయవాదులు కాశయ్య, వెంకటేశ్వరరెడ్డి తదితరులు సన్మానించి అభినందనలు తెలిపారు. ప్రిన్సిపాల్ సుధాకర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

డిగ్రీ అడ్మిషన్‌లకు దరఖాస్తుల ఆహ్వానం

పెద్దదోర్నాల: మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లకు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ డాక్టర్ సయ్యద్ మగ్బుల్ హుస్సేన్ తెలిపారు. ఈ నెల 19వ తేదీ నుంచి 24వ తేదీ లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

వరిగడ్డి వామి దగ్ధం

అర్ధవీడు (కంభం): కొత్తూరు గ్రామంలో సోమవారం రాత్రి షార్ట్ సర్క్యూట్‌తో దారా దానియేలుకు చెందిన వరిగడ్డి వామి దగ్ధమైంది. రెండు ట్రాక్టర్ల గడ్డి పూర్తిగా కాలిపోయింది. రూ.50 వేల వరకు నష్టం వాటిల్లిందని బాధితుడు వాపోయాడు.



మార్కాపురం: విద్యార్థులకు అవార్డులు అందజేస్తున్న ఎమ్మెల్యే కేపీ, అధికారులు



కొనకనమిట్ల: గొట్లగట్టులో అవార్డులు అందుకుంటున్న విద్యార్థులు



కురిచేడు: విద్యార్థులను సన్మానిస్తున్న నాయకులు, అధికారులు

విద్యాభివృద్ధికి సీఎం కృషి

- జగనన్న ఆణిముత్యాలు అవార్డుల ప్రదానోత్సవంలో ఎమ్మెల్యే కేపీ

మార్కాపురం టౌన్: స్వాతంత్ర్యం అనంతరం 75 ఏళ్లలో ఎన్నడూ లేని విధంగా విద్యాభివృద్ధికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విశేష కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి పేర్కొన్నారు. సోమవారం మార్కాపురం జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో నియోజకవర్గ స్థాయి జగనన్న ఆణిముత్యాలు అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలలు, కార్పొరేట్ స్కూల్స్ కంటే మిన్నగా ఉన్నాయని, కొన్ని చోట్ల నోఅడ్మిషన్ బోర్డులు కూడా పెడుతున్నారంటే ప్రభుత్వ పాఠశాలలు ఎంత అభివృద్ధి చెందాయో అర్థమవుతోందన్నారు. విద్యార్థులను ప్రోత్సహించేందుకు వారి ప్రతిభాపాటవాలను గుర్తించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి జగనన్న ఆణిముత్యాలు పేరుతో ప్రశంస పత్రం, మెడల్, నగదును అందిస్తున్నారన్నారు. విద్యార్థులతో పాటు ప్రధానోపాధ్యాయులకు, ప్రిన్సిపాళ్లకు ప్రతిభ అవార్డులు ప్రదానం చేయడం గొప్ప విషయమన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాలకు పంపాలని, ఉపాధ్యాయులు కూడా వారికి ప్రత్యేక శిక్షణ ఇచ్చి ఉన్నతంగా తీర్చిదిద్దాలని, నైతిక విలువలు, క్రమశిక్షణతో కూడిన విద్యను అందించాలని కోరారు. కార్యక్రమంలో తర్లుపాడు జెడ్పీటీసీ వెన్నా ఇందిర, ఎంపీపీలు పి.అరుణ, భూలక్ష్మి, ఎంఈఓలు రాందాస్‌నాయక్, టి.శ్రీనివాసులు, సుజాత, ఏఎస్‌డబ్ల్యూ అరుణ, హెచ్‌ఎంలు చంద్రశేఖరరెడ్డి, జీఎల్ రమేష్‌బాబు, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

■ **కొనకనమిట్ల:** భవిష్యత్ తరాలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం విద్యాభివృద్ధికి కృషి చేస్తోందని మాజీ ఎంపీపీ, గొట్లగట్టు ఎంపీటీసీ ఉడుముల రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. గొట్లగట్టు జెడ్పీ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి పరీక్షల్లో మండలంలో టాపర్‌గా నిలిచిన విద్యార్థులు ఉప్పుటూరి వెంకట తేజశ్విని, రేణిమడుగు కిషోర్, పాలసాని హృతిక్ రోషన్‌రెడ్డికి సోమవారం హెచ్‌ఎం ఎన్‌వీ సుధారాణి ఆధ్వర్యంలో మెడల్స్, సర్టిఫికెట్లు, నగదు అందజేశారు. కార్యక్రమంలో పీఎంసీ చైర్మన్ పరిటాల నారాయణరావు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

■ **కురిచేడు:** విద్యావంతులు అభివృద్ధి చెందితే ఆ రాష్ట్రం ఆర్థికంగా అభివృద్ధి చెందుతుందని నమ్మిన నేత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి..అని జెడ్పీటీసీ నుసుం వెంకట నాగిరెడ్డి అన్నారు. స్థానిక వైఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు జీఎస్ రంగసాయి, జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు బి.మాధవిల అధ్యక్షతన సోమవారం జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమాలు నిర్వహించారు. ప్రోత్సాహక బహుమతులు అందుకునేందుకు విద్యార్థులు పోటీపడాలని జెడ్పీటీసీ పిలుపునిచ్చారు. చదువును ఫ్యాషన్‌గా అలవాటు చేసుకోవాలని అంబేడ్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ బండి బలరామిరెడ్డి పేర్కొన్నారు. అనంతరం వైఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు కే.శ్రీనివాసరావు, ఎం.శ్రీకాంత్, జి. కృష్ణారెడ్డి, జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల విద్యార్థులు అంజలి, నవ్య, గాయత్రిలకు శాలువా, సర్టిఫికెట్, నగదు బహూకరించి సన్మానించారు. ఎంఈఓ వస్త్రాంనాయక్, సర్పంచ్ కేసనపల్లి కృష్ణయ్య, ఆయా పాఠశాలల విద్యా కమిటీ చైర్మన్‌లు సుభాషిణి, నుసుం అంజలి, ఎన్వీ నాగిరెడ్డి, రమాదేవి, హెల్డా నైటింగేల్, కంభంపాటి నాగరాజు పాల్గొన్నారు.

■ **తాళ్లూరు:** ప్రతిభ చాటిన ఉత్తమ విద్యార్థులను ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని జెడ్పీటీసీ మారం వెంకటరెడ్డి అన్నారు. స్థానిక కస్తూరిబా పాఠశాలలో సోమవారం జగనన్న ఆణిముత్యాలకు ప్రోత్సాహక బహుమతులు అందించారు. ఎంఈఓ జి.సుబ్బయ్య అధ్యక్షతన సభ నిర్వహించారు. జెడ్పీటీసీ మారం వెంకటరెడ్డి, వైస్ ఎంపీపీ ఐ.వెంకటేశ్వరరెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో మరింత ప్రతిభ చాటాలని, ప్రభుత్వ ప్రోత్సాహంతో పాటు తాను కూడా మొదటి ర్యాంక్ సాధించిన విద్యార్థికి ప్రోత్సాహక బహుమతి రూ.5 వేలు అందిస్తానని జెడ్పీటీసీ చెప్పారు. సర్పంచి మేకల చార్లెస్ సర్జన్, కో ఆప్షన్ మెంబర్ కరిముల్లా, మల్కాపురం సర్పంచి వలి, కేజీబీవీ ప్రిన్సిపాల్ సృజన పాల్గొన్నారు. లక్కవరం జెడ్పీ ఉన్నత పాఠశాలలో జగనన్న ఆణిముత్యాలకు ప్రోత్సాహక బహుమతులు అందించారు. సర్పంచి వరలక్ష్మి, మాజీ సర్పంచిలు టీవీ శంకర్‌రెడ్డి, టీవీ సుబ్బారెడ్డి, హెచ్‌ఎం రమణకుమార్, ఎస్‌ఎంసీ చైర్మన్ పరమేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

■ **పెద్దారవీడు:** మండలంలో సుంకేసుల జెడ్పీహెచ్ పాఠశాలలో హెచ్‌ఎం పి.కృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమం సోమవారం నిర్వహించారు. పాఠశాల స్థాయిలో 10వ తరగతిలో అత్యధికంగా మార్కులు సాధించిన విద్యార్థులు ప్రథమ బహుమతి గుగ్గెపోగు నవీన్, ఆవుల రంగరాజు రూ.3 వేలు, ద్వితీయ బహుమతి మండ్లా శివకాశి రూ.2 వేలు, తృతీయ బహుమతి బెజవాడ యశ్వంత్ రూ.1000 నగదు, మెడల్, ప్రశంస పత్రం అందజేశారు. సర్పంచ్ గుడెపోగు రమేష్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ నియోజకవర్గం, జిల్లా స్థాయిలో ఆణిముత్యాలుగా విద్యార్థులు ఎదగాలని ఆకాంక్షించారు. ఎంపీటీసీ భూతపాటి అబ్రావతి, పాఠశాల చైర్మన్ దుగ్గి చిన్ననారపరెడ్డి పాల్గొన్నారు.

■ **త్రిపురాంతకం:** జగనన్న ఆణిముత్యాలు అందుకున్న అంబేడ్కర్ గురుకులం విద్యార్థినులను ఎంపీపీ కోట్ల సుబ్బారెడ్డి సత్కరించారు. మండలంలోని దూపాడు అంబేడ్కర్ గురుకులం విద్యార్థినులు జిల్లా, నియోజకవర్గ స్థాయిలో ప్రతిభ కనబరిచారు. ఇంటర్ హెచ్‌ఈసీ విద్యార్థిని పి.ప్రియాంక రూ.50 వేల పారితోషికం అందుకున్నారు. సీఈసీ విద్యార్థిని ఎం.మిరియమ్మ పదిహేను వేల రూపాయలు, బంకా భవాని మూడు వేల రపాయలు, ఎస్‌బీ రేచల్ రెండువేల రూపాయలు, ఎం.సుచిత్ర వెయ్యి రూపాయలు పారితోషికాన్ని సాధించారు. వీరిని ఎంపీపీ అభినందించారు. సమావేశంలో ప్రిన్సిపాల్ మధుర వాణి, వైఎస్సార్ సీపీ నాయకుడు కె.గురవారెడ్డి పాల్గొన్నారు.

■ **పుల్లలచెరువు:** జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమంలో భాగంగా పదో తరగతి, ఇంటర్ ఫలితాల్లో విశేష ప్రతిభ కనబరిచిన విద్యార్థులను స్థానిక కెజీబీవీ పాఠశాలలో సోమవారం ప్రిన్స్‌పాల్ లిల్లీప్రకాశ్ వాణి ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయుల చేతుల మీదగా అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహంతో పాటు ప్రశంసపత్రం, మెడల్ అందజేశారు. ఏఎంసీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, ఎంపీపీ లాజర్‌లు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యకు, వైద్యంకు అధిక ప్రాధాన్యం ఇస్తోంన్నారు. తహసీల్దార్ దాసు, ఎంపీడీవో మరియదాసు, ఎంఈవో శామ్యూల్‌జాన్, కమిటీ చైర్మన్ సుబ్బయ్య, మండల సచివాలయ కన్వీనర్ వెంకటేశ్వర్లు, పార్టీ నాయకులు కాశయ్య, హనుమంతరావు పాల్గొన్నారు.

■ **ముండ్లమూరు:** విద్యార్థులు చిన్నతనం నుంచి కష్టపడి చదివితేనే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని ఎంపీపీ సుంకర సునీత అన్నారు. స్థానిక ఆదర్శ పాఠశాలలో సోమవారం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జగనన్న ఆణిముత్యాల కిట్లు అందజేశారు. మండల స్థాయిలో మొదటి మూడు ర్యాంకులు సాధించిన విద్యార్థులు ఆదర్శ పాఠశాలలో చదువుతున్న పసుపుగల్లు గ్రామానికి చెందిన తూము శివ పార్వతి (565), ఏరువ కృష్ణారెడ్డి (563), మేడగం హాసిని (559) మార్కులు సాధించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సుంకర బ్రహ్మారెడ్డి, జెడ్పీటీసీ తాతపూడి రత్నరాజు, ప్రిన్సిపల్ కె. పూర్ణచంద్రరావు పాల్గొన్నారు.

పెద్దదోర్నాల: జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మెరుగైన ఫలితాలు సాధించిన విద్యార్థుల అభినందన కార్యక్రమం సోమవారం జరిగింది. సర్పంచ్ చిత్తూరి హారిక, ఎంఈఓ మస్తాన్‌నాయక్, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు నారాయణరెడ్డి, పేరెంట్స్ కమిటీ చైర్మన్ చిట్టె వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు. పెద్దబొమ్మలాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ఝాన్సీలక్ష్మీబాయి తదితరులు పాల్గొని ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందించారు.



తాళ్లూరు: బహుమతులు అందిస్తున్న జెడ్పీటీసీ మారం వెంకటరెడ్డి



త్రిపురాంతకం: విద్యార్థినులతో ఎంపీపీ

నేడు గడపగడపకు మన ప్రభుత్వం

త్రిపురాంతకం: గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం మంగళవారం త్రిపురాంతకంలో జరుగుతుందని, రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధిశాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ హాజరవుతారని ఎంపీడీఓ సాంబశివరావు తెలిపారు. త్రిపురాంతకం అంబేడ్కర్ కాలనీలో గడప గడపకు మన ప్రభుత్వం జరగనుందని చెప్పారు. గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, షాదిఖాన కాంపౌండ్ వాల్, సిమెంట్ రోడ్డు ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. అధికారులంతా తప్పనిసరిగా హాజరు కావాలని ఎంపీడీఓ విజ్ఞప్తి చేశారు.

బైకును ఢీకొన్న కారు.. ఒకరికి గాయాలు

ముండ్లమూరు: మండలంలోని శంకరాపురం వద్ద సోమవారం రాత్రి ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొనడంతో ఒకరికి గాయలయ్యాయి. సంతమాగులూరు మండలం కామేపల్లికి చెందిన వినోద్ ద్విచక్ర వాహనంపై శంకరాపురం వచ్చి పనులు చూసుకొని రాత్రి ఇంటికి వెళ్లేందుకు గ్రామం నుంచి దర్శి-అద్దంకి ప్రధాన రహదారి ఎక్కుతున్నాడు. అదే సమయంలో దర్శి నుంచి వస్తున్న కారు ద్విచక్ర వాహనాన్ని బలంగా ఢీకొట్టింది. ప్రమాదంలో వినోద్‌కు గాయాలు కాగా 108లో అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

వృద్ధాశ్రమానికి బియ్యం వితరణ

కురిచేడు: దర్శి మండలం రాజంపల్లి గ్రామానికి చెందిన వజ్జా నారాయణమ్మ 2వ వర్ధంతి సందర్భంగా ఆమె కుమార్తె నాగమణి, కుమారుడు శ్రీనివాసరావులు మండలంలోని పడమరవీరాయపాలెం శ్రీకరుణా వృద్ధాశ్రమానికి సోమవారం నిత్యావసరాలు అందజేశారు. వృద్ధుల పోషణార్థం మూడు క్వింటాళ్ల బియ్యం, నూనె డబ్బా, కంది పప్పు అందేశారు. వృద్ధులను పరామర్శించి వారికి స్వీట్లు పంపిణీ చేశారు.

డీఎల్ఈడీ పరీక్షకు 39 మంది హాజరు

కంభం: స్థానిక జెడ్పీ బాలికోన్నత పాఠశాలలో సోమవారం ప్రారంభమైన డీఎల్‌ఈడీ సప్లమెంటరీ పరీక్షలకు 151 మంది విద్యార్థులకుగానూ 39 మంది మాత్రమే హాజరైనట్లు చీఫ్ సూపరింటెండెంట్ కాశయ్య తెలిపారు. ఎంఈవో మాల్యాద్రి పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేశారు.

ఇంటర్ విద్యార్హతతో ఉద్యోగావకాశాలు

మార్కాపురం: ఇంటర్మీడియెట్ అర్హతతో హెచ్‌సీఎల్ కంపెనీలో ఉద్యోగావకాశాలు ఉన్నాయని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి లోకనాథం పేర్కొన్నారు. సోమవారం మార్కాపురం పట్టణంలోని డాక్టరు శామ్యూల్ జార్జ్ ఇంజినీరింగ్ కళాశాలలో డివిజన్‌లోని పలువురు ఇంటర్ విద్యార్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. మొత్తం 73 మంది విద్యార్థులు హాజరు కాగా 45 మంది అర్హత సాధించారని, ఇంటర్వ్యూలో 18 మంది ఎంపికయ్యారని వివరించారు. కలెక్టర్ దినేష్‌కుమార్ చొరవతో హెచ్‌సీఎల్ కంపెనీ జాబ్‌మేళా నిర్వహించిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రాజబాబు, కంపెనీ ప్రతినిధి రాజ్‌కుమార్, స్కిల్ హబ్ కోఆర్డినేటర్ బెనర్జీ మోహన్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

భూసార పరీక్షలతో ఎన్నో ప్రయోజనాలు

గిద్దలూరు రూరల్: భూసార పరీక్షలతో రైతులకు ఎన్నో ప్రయోజనాలు చేకూరుతాయని గిద్దలూరు వ్యవసాయ సంచాలకులు డాక్టర్ డి.బాలాజీనాయక్ అన్నారు. మండలంలోని ముండ్లపాడు గ్రామ పరిధిలో సోమవారం భూసార పరీక్షల నమూనాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. మండలం మొత్తం నమూనాలు సేకరించి జిల్లా కేంద్రానికి పంపనున్నట్లు బాలాజీనాయక్ తెలిపారు. రైతులు భూసార పరీక్షల గురించి క్షుణ్ణంగా తెలుసుకోవాలన్నారు. భూమిలో ఏయే పోషకాలు ఎంత మేరకు ఉన్నాయో తెలుసుకునేందుకు భూసార పరీక్షలు అవసరమన్నారు. నేల సాంద్రత గురించి తెలుసుకుని దాన్ని మెరుగుపరుచుకోవచ్చన్నారు. ఎరువుల వినియోగం తగ్గించుకోవచ్చన్నారు. కార్యక్రమంలో ఏవో విజయభాస్కర్‌రెడ్డి, విస్తరణాధికారి శ్రీనివాసరెడ్డి, రైతు భరోసా కేంద్రం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల్లో ఉజ్వల భవిష్యత్‌కు పునాది

పొదిలి: అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు ఆటపాటలతో కూడిన విద్యనందిస్తూ వారి ఉజ్వల భవిష్యత్‌కు పునాది వేస్తున్నట్లు సీడీపీఓ సుధామారుతి పేర్కొన్నారు. సోమవారం జనభాగీదారి కార్యక్రమం నగర పంచాయతీ పరిధిలోని కంభాలపాడులో నిర్వహించారు. సీడీపీఓ మాట్లాడుతూ.. మూడు నుంచి ఆరేళ్లలోపు పిల్లల మానసిక వికాసం, సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా అంగన్‌వాడీ కేంద్రాలు పనిచేస్తున్నాయన్నారు. పోషకాహార పంపిణీ, ఇతర సేవల గురించి వివరించారు. ముందుగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఒకటో తరగతిలో చేరనున్న పిల్లలకు సర్టిఫికెట్లు అందజేశారు. చిన్నారులకు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు సుభాషిణి, ఝాన్సీరాణి, లక్ష్మీ ప్రసన్న, ప్రథమ్ కోఆర్డినేటర్ ఎస్.వెంకటరావు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

క్రమశిక్షణతో కూడిన విద్య అభ్యసించాలి

దర్శి: విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలు చేరుకోవాలని కొత్తపల్లి సర్పంచ్ రాము సూచించారు. కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆణిముత్యాలు కార్యక్రమం సోమవారం జరిగింది. పదో తరగతిలో మొదటి స్థానంలో నిలిచిన అంబటి ఇందు, రెండో స్థానంలో ఎస్.కళావతి, మూడో స్థానంలో నిలిచిన శివపార్వతిలకు రూ.3 వేలు, 2 వేలు, వెయ్యి రూపాయల నగదు బహుమతులు, మెడల్స్, ప్రశంసపత్రాలు అందజేశారు. ఎస్ఎంసీ చైర్మన్ వెంకటేశ్వరరెడ్డి, మాజీ ఎస్ఎంసీ చైర్మన్ నాగిరెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు కిరణ్‌కుమారి, ఉపాధ్యాయులు కృష్ణారావు, జనార్దన్‌రెడ్డి, కోటేశ్వరరరావు, తిరుపతిరావు, వెంకటేశ్వర్లు, రెడ్డి నాయక్ పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన గిద్దలూరు ఎంఈఓ-2

గిద్దలూరు రూరల్: గిద్దలూరు ఎంఈఓ-2గా నియమితులైన జింకా వెంకటేశ్వరరావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. పలువురు హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు ఆయన్ను కలిసి అభినందనలు తెలిపారు.

నేతన్నల సమస్యలు పరిష్కరించండి



సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న చేనేత సంఘ ప్రతినిధులు

మార్కాపురం టౌన్: నేతన్నల సమస్యలు పరిష్కరించాలని ఏపీ చేనేత ఐక్య కార్యాచరణ కమిటీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గొపిశెట్టి రామాంజనేయులు, కమిటీ సభ్యులు సోమవారం స్పందనలో సబ్ కలెక్టర్ సేతు మాధవన్‌కు వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలో చేనేతలకు నేతన్న నేస్తం కింద రూ.24 వేల రుపాయలు ఆర్థిక సహాయం అందిస్తున్న ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. నేతన్నలకు 3 సెంట్ల స్థలం మంజూరు చేసి హౌస్ కం వర్క్ షెడ్ నిర్మించి ఇవ్వాలని కోరారు. విద్యా సంస్థలు, అన్ని ప్రభుత్వ సంస్థల్లో చేనేత వస్త్రాలు ధరించేలా ఆదేశాలు ఇవ్వాలని, నూలు, పట్టు, జరీ, రంగులు, రసాయనాల ధరలు 2021 నాటి స్థాయికి తగ్గించాలని కోరారు. కార్యక్రమంలో శంకర్, సుబ్బయ్య, వీరయ్య, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు. కాగా సబ్ కలెక్టర్‌కు పలువురు తమ పలు సమస్యలపై వినతిపత్రాలు అందజేశారు.

ఎంఈవో-2గా ఇందిర

పుల్లలచెరువు: ప్రభుత్వం పలువురు హెచ్‌ఎంలకు ఎంఈవో-2గా పదోన్నతులు ఇవ్వగా అందులో భాగంగా పుల్లలచెరువు ఎంఈవో-2 గా ఇందిర సోమవారం విధుల్లో చేరారు. ఈమె యర్రగొండపాలెం జెడ్పీ పాఠశాల హెచ్‌ఎంగా పనిచేస్తూ పదోన్నతిపై పుల్లలచెరువు ఎంఈవో-2గా చేరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం తనకు అప్పగించిన విధులను సక్రమంగా నిర్వహిస్తూ మండలంలో విద్యాభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

మార్కాపురం ఎంఈఓ-2గా శ్రీనివాసులు



శ్రీనివాసులు

మార్కాపురం: మార్కాపురం ఎంఈఓ-2గా టి.శ్రీనివాసులు నియమితులయ్యారు. రాయవం జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్న ఆయనను ఎంఈఓ-2గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు.

మట్టి పరీక్షలతో రైతులకు ఉపయోగం

దొనకొండ: గ్రామాల్లోని రైతులు పండించే పొలాల్లో ఏటా మట్టి నమూనాలు సేకరించి పరీక్షలు చేయించుకుంటే చాలా ఉపయోగం ఉంటుందని మండల వ్యవసాయాధికారి ఎస్.లక్ష్మీనారాయణ తెలిపారు. మండలంలోని చందవరం, పోలేపల్లి, పెదన్నపాలెం గ్రామాల్లో వ్యవసాయాధికారి సమక్షంలో ఆర్‌బీకే సిబ్బంది సోమవారం మట్టి నమూనా సేకరించారు. దీని వలన పొలాల్లో ఎంత మేరకు నత్రజని, పొటాషియం, మెగ్నీషియం, బోరాన్, జింక్ మొక్కలకు ఉపయోగపడే పోషకాలు భూమిలో అందుబాటులో ఉన్నాయని తెలుస్తుందన్నారు. ఈ సంవత్సరం మండలంలో 406 నమూనాలు తీసినట్లు పేర్కొన్నారు. పొలాల్లో పంటలు సరిగా మొలవక పోయినా, మొలక శాతం సరిగా రాకపోయినా సంబంధిత ఆర్‌బీకే సిబ్బందితో సంప్రదించి వారి పొలాల్లో మట్టి నమూనా తీసుకోవాల్సిన అవసరం ఉందని వ్యవసాయాధికారి తెలిపారు. ఆయన వెంట సురేంద్ర గౌడ, ఆంజనేయులు, వీణకుమారి, బాబు ఉన్నారు.

మార్కాపురం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

- ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి



శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి

మార్కాపురం: మార్కాపురం పట్టణాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని ఒకటో వార్డు పరిధిలో రూ.15 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పట్టణ ప్రజలకు మౌలిక వసతులు పూర్తి స్థాయిలో కల్పించేందుకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. వివిధ ప్రాంతాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, పైపులైన్ల ఏర్పాటు తదితర పనులను వేగంగా చేపడుతున్నామన్నారు. తాగునీటి సమస్య, విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా మున్సిపల్ సిబ్బంది చర్యలు చేపట్టాలని సూచించారు. మార్కాపురం పట్టణంలో అసంపూర్తిగా ఉన్న రోడ్ల నిర్మాణాన్ని పూర్తి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో చైర్మన్ బాలమురళీకృష్ణ, వైస్ చైర్మన్ ఇస్మాయిల్, కౌన్సిలర్ మారంరెడ్డి లత, కృష్ణారెడ్డి, కో ఆప్షన్ సభ్యురాలు వనజాక్షి చెన్నారెడ్డి, ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు చెంచిరెడ్డి, సాధన కళాశాల డైరెక్టర్ రాజగోపాల్‌రెడ్డి, గుంటక వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రేణుక యల్లమ్మ తల్లికి ఎమ్మెల్యే పూజలు

బేస్తవారిపేట: మండలంలోని అక్కపల్లెలో రేణుకయల్లమ్మ తల్లి కొలుపులను సోమవారం ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి పుట్ట పూజ, జమ్మిపూజ వైభవంగా నిర్వహించారు. ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



పూజలు చేస్తున్న ఎమ్మెల్యే అన్నా రాంబాబు

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

కొమరోలు: సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గిద్దలూరు సీఐ దేవప్రభాకర్ తెలిపారు. స్థానిక పోలీసుస్టేషన్‌లో వ్యాపారస్తులకు సోమవారం సైబర్ నేరాలపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఎస్సై సుబ్బరాజు, ఏఎస్ఐ గోపాలక్రిష్ణ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.